TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదాబ్ హైదరాబాద్

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 173 | శనివారం 07 నవంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



జార్ఖండ్‌లో ఘోర ప్రమాదం.. జనాలపైకి

దూసుకెళ్లిన లారీ.. ఏడుగురి మృతి

జార్ఖండ్‌లోని ఖుంటి జిల్లాలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. రోడ్డు ప్రమాదానికి గురైన స్కూటీని పరిశీలించేందుకు అక్కడికి చేరుకున్న వారిపైకి వేగంగా వచ్చిన లారీ దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. లారీ ఢీకొనడంతో పలువురు తీవ్రంగా గాయపడగా.. ఘటనా స్థలం వద్ద హృదయవిదారక పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



తరుణ్ తేజ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో షాక్..

దీపావళి బెయిల్ పిటిషన్ తిరస్కరణ

తెహెల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. 2013 నాటి అత్యాచార కేసులో ఆయనకు విధించిన పదేళ్ల జైలుశిక్షను నిలిపివేయడానికి, దీపావళి సందర్భంగా మధ్యంతర బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తన శిక్షను నిలిపివేయాలని కోరుతూ తేజ్‌పాల్ దాఖలు చేసిన పిటిషిన్ విచారణ సందర్భంగా.. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తనపై వచ్చిన అభియోగాన్ని, శిక్షను సవాల్ చేస్తున్న తేజ్‌పాల్‌కు ఉపశమనం కల్పించేందుకు తాము సుముఖంగా లేమని ధర్మాసనం పేర్కొంది.



బీహార్‌లో సంచలనం.. పోలీసుల

ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు నిందితులు హతం!

బీహార్ రాష్ట్రంలోని పాట్నా జిల్లాలో తీవ్ర కలకలం రేపిన పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం) అధ్యక్షుడి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ హత్య కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు వ్యక్తులు.. పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించారు. మృతులను రాజేష్ శర్మ, బబ్లూ కుమార్, జేపీ యాదవ్‌గా పోలీసులు గుర్తించారు. మనేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షేర్‌పూర్ గంగా ఘాట్ సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.నిందితుల కదలికలపై సమాచారం అందుకున్న పోలీసులు వారిని పట్టుకునేందుకు అక్కడికి చేరుకోగా.. పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో పోలీసులకు, నిందితులకు మధ్య సుమారు 20 నిమిషాల పాటు హోరాహోరీగా కాల్పులు జరిగాయి.

ప్రభుత్వ పథకాల లబ్ధికి

ఓటర్ ఐడీ..

బీజేపీపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



కేంద్రంలో శాశ్వతంగా అధికారంలో కొనసాగేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికలను తారుమారు చేసి ప్రజల ఓటు హక్కును హరించేందుకు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను నిర్ధారించడానికి ఆధార్ కార్డులకు బదులుగా ఓటర్ ఐడీ కార్డులను ఉపయోగిస్తామని కేంద్ర మంత్రి లలన్ సింగ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించారు.ఆధార్‌కు బదులుగా ఓటర్ ఐడీ ఆధారంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడం పౌరుల ప్రాథమిక హక్కులకు ముప్పు కలిగించవచ్చని ఎంపీ రాహుల్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ప్రయోజనాలను పొందడాన్ని ఓటర్ల జాబితాలతో ముడిపెడుతున్నారని, అయితే ఆ జాబితాలను ఇప్పటికే



తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీని వ్యతిరేకించే లేదా విమర్శించే లక్షలాది మంది పేర్లను తొలగించడానికి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను ఉపయోగిస్తున్నారని చెప్పుకొచ్చారు. బీజేపీని విమర్శించే వారిని లక్ష్యంగా చేసుకుని సంక్షేమ పథకాల ప్రయోజనాలను నిరాకరించే పరిస్థితి ఏర్పడవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. సర్ ప్రక్రియను ఆపకపోతే ఓటర్ల జాబితా నుంచి మరిన్ని పేర్లు తొలగించే అవకాశం ఉందని ఆరోపించారు.

తెలంగాణ కాంగ్రెస్ పంచాయతీలపై

ఏఐసీసీకి టీపీసీసీ చీఫ్ నివేదిక



తెలంగాణ కాంగ్రెస్‌లో జరుగుతున్న పంచాయతీలపై ఏఐసీసీకి రిపోర్ట్ చేరింది. అన్ని పంచాయతీలపై ముందస్తు సమాచారంతో అధిష్ఠానానికి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ రిపోర్ట్ పంపించారు. మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావులకు మధ్య జరిగిన వివాదంపై నివేదిక పంపారు. అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా రిపోర్ట్ పంపించారు. కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ అంశాన్ని హైకమాండ్‌కు చేరవేశారు. అంతేకాకుండా పెద్దపల్లిలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ అధిష్ఠానానికి పీసీసీ చీఫ్ రిపోర్ట్ పంపారు. త్వరలోనే అన్ని పంచాయతీలపై ఇరువర్గాలతో మాట్లాడి పూర్తి నివేదికను పీసీసీ చీఫ్ తయారు చేయనున్నట్లు తెలుస్తోంది.

రాహుల్ గాంధీ టీ మీటింగ్‌కు

సిద్ధరామయ్య గైర్హాజరు!



కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన కీలక సమావేశానికి దూరంగా ఉన్నారు. ఈరోజు రాహుల్ గాంధీ టీ మీటింగ్‌కు తాను హాజరుకాలేనని, ముందుగా నిర్ణయించుకున్న పర్యటన ఉందని ఆయన పార్టీకి తెలియజేశారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్ ఈ సమావేశానికి హాజరవుతారని తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం సిద్ధరామయ్య ఈరోజు హాసన్ జిల్లా పర్యటనకు వెళ్లారు. అక్కడ చారిత్రక హసనాంబ ఆలయంలో జరుగుతున్న వార్షిక జాతర మహోత్సవంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకోనున్నారు.

హైదరాబాదీలకు దీపావళి కానుక..

భారీగా తగ్గిన మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ ధరలు

హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉద్దేశించిన కామన్ పాస్ ధరలను భారీగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త ధరలు నవంబర్ 8 నుంచి అమలులోకి రానున్నాయి.తాజా నిర్ణయంతో గతంలో రూ. 8,500గా ఉన్న నెలవారీ కామన్ పాస్ ధర ఇప్పుడు రూ. 4,000కి తగ్గింది.



హైదరాబాద్‌లో డీటీఎఫ్ దాడులు.. భారీగా డ్రగ్స్ పట్టివేత, ఒకరి అరెస్ట్



జార్ఖండ్‌లో ఘోర ప్రమాదం.. జనాలపైకి దూసుకెళ్లిన లారీ.. ఏడుగురి మృతి

ఇంటర్నెట్ డెస్క్:

జార్ఖండ్‌లోని ఖుంటి జిల్లాలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. రోడ్డు ప్రమాదానికి గురైన స్కూటీని పరిశీలించేందుకు అక్కడికి చేరుకున్న వారిపైకి వేగంగా వచ్చిన లారీ దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. లారీ ఢీకొనడంతో పలువురు తీవ్రంగా గాయపడగా.. ఘటనాస్థలం వద్ద హృదయవిదారక పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఖుంటి సదర్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారిని పాకో దేవి, కసిలా దేవి, మన్ను దేవి, గోలు కుమార్, అంజలి కుమారి, తూటీ కుమారి, సౌరభ్ నాయక్‌గా గుర్తించారు. ఒకే ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాల్లో విషాదం అలుముకుంది.

పరారీలో లారీ డ్రైవర్..

ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పరారైనట్లు సమాచారం. అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మొదట స్కూటీ ప్రమాదం ఎలా జరిగింది? ఆ తర్వాత లారీ అక్కడున్న జనాలపైకి ఎలా దూసుకొచ్చింది? డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా? అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనాస్థలిలో ఆధారాలు సేకరించి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

తరుణ్ తేజ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో షాక్.. దీపావళి బెయిల్ పిటిషన్ తిరస్కరణ

ఇంటర్నెట్ డెస్క్:

తెహెల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. 2013 నాటి అత్యాచార కేసులో ఆయనకు విధించిన పదేళ్ల జైలుశిక్షను నిలిపివేయడానికి, దీపావళి సందర్భంగా మధ్యంతర బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తన శిక్షను నిలిపివేయాలని కోరుతూ తేజ్‌పాల్ దాఖలు చేసిన పిటిషిన్ విచారణ సందర్భంగా.. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తనపై వచ్చిన అభియోగాన్ని, శిక్షను సవాల్ చేస్తున్న తేజ్‌పాల్‌కు ఉపశమనం కల్పించేందుకు తాము సుముఖంగా లేమని ధర్మాసనం పేర్కొంది.కాగా.. బాంబే హైకోర్టు తీర్పుపై తేజ్‌పాల్ దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉండగా.. దీపావళి సందర్భంగా మధ్యంతర బెయిల్ కోరుతూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తేజ్‌పాల్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. దీపావళికి తేజ్‌పాల్‌ను ఇంటికి పంపేందుకు అనుమతించాలని అభ్యర్థించారు. అయితే.. ఈ వాదనల్ని గోవా ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వ్యతిరేకించారు.

ఇదీ కేసు..

గోవాలో 2013 నవంబర్‌లో నిర్వహించిన థింక్‌ఫెస్ట్ కార్యక్రమం సందర్భంగా ఓ మహిళా సహోద్యోగిపై తరుణ్ తేజ్‌పాల్ లైంగిక దాడికి పాల్పడ్డారంటూ కేసు నమోదైంది. 2021లో తేజ్‌పాల్‌ను గోవా సెషన్స్ కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అయితే.. ఈ తీర్పును ఆ రాష్ట్ర ప్రభుత్వం బాంబే హైకోర్టులో సవాల్ చేసింది. విచారణ అనంతరం హైకోర్టు ఆయన్ను దోషిగా తేల్చి.. పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,21,000 జరిమానా విధిస్తూ 4 వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు తేజ్‌పాల్. లొంగిపోవడం నుంచి తనకు తక్షణమే మినహాయింపు కల్పించాలని కోరారు. కానీ ఆయన అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది.

బీహార్‌లో సంచలనం.. పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు నిందితులు హతం!

ఇంటర్నెట్ డెస్క్:

బీహార్ రాష్ట్రంలోని పాట్నా జిల్లాలో తీవ్ర కలకలం రేపిన పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం) అధ్యక్షుడి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ హత్య కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు వ్యక్తులు.. పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించారు. మృతులను రాజేష్ శర్మ, బబ్లూ కుమార్, జేపీ యాదవ్‌గా పోలీసులు గుర్తించారు. మనేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షేర్‌పూర్ గంగా ఘాట్ సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.నిందితుల కదలికలపై సమాచారం అందుకున్న పోలీసులు వారిని పట్టుకునేందుకు అక్కడికి చేరుకోగా.. పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో పోలీసులకు, నిందితులకు మధ్య సుమారు 20 నిమిషాల పాటు హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఇరువైపుల నుంచి దాదాపు 30 రౌండ్ల వరకు తుపాకీ కాల్పులు జరిగినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. కాల్పుల శబ్దాలతో షేర్‌పూర్ గంగా ఘాట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళన నెలకొంది. ఈ ఘటనలో ముగ్గురు నిందితులు తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారు.

ఎన్‌కౌంటర్‌లో మనేర్ ఎస్‌హెచ్‌ఓకు గాయాలు..

ఈ ఎదురుకాల్పుల్లో మనేర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) రజనీష్ కుమార్ కూడా తుపాకీ గుండు గాయానికి గురయ్యారు. కాల్పుల సమయంలో ఆయనకు బుల్లెట్ తగలడంతో వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. పీఏసీఎస్ అధ్యక్షుడి హత్య కేసులో ఈ ముగ్గురు నిందితుల పాత్రపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు చేపట్టగా, వారిని పట్టుకునే క్రమంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది. ముగ్గురు నిందితులు మృతి చెందడంతో ఈ హత్య కేసు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకున్నట్లయింది. ఘ ఇరువైపుల నుంచి ఎన్ని రౌండ్ల కాల్పులు జరిగాయి, ఎన్‌కౌంటర్‌కు దారితీసిన పరిస్థితులు ఏమిటి, హత్య కేసులో మరికొందరి ప్రమేయం ఉందా అనే కోణాల్లో అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో పాట్నా జిల్లాలో భద్రతా చర్యలను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు.



ప్రభుత్వ పథకాల లబ్ధికి ఓటర్ ఐడీ..

బీజేపీపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ:

కేంద్రంలో శాశ్వతంగా అధికారంలో కొనసాగేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికలను తారుమారు చేసి ప్రజల ఓటు హక్కును హరించేందుకు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను నిర్ధారించడానికి ఆధార్ కార్డులకు బదులుగా ఓటర్ ఐడీ కార్డులను ఉపయోగిస్తామని కేంద్ర మంత్రి లలన్ సింగ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించారు.ఆధార్‌కు బదులుగా ఓటర్ ఐడీ ఆధారంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడం పౌరుల ప్రాథమిక హక్కులకు ముప్పు కలిగించవచ్చని ఎంపీ రాహుల్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ప్రయోజనాలను పొందడాన్ని ఓటర్ల జాబితాలతో ముడిపెడుతున్నారని, అయితే ఆ జాబితాలను ఇప్పటికే తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీని వ్యతిరేకించే లేదా విమర్శించే లక్షలాది మంది పేర్లను తొలగించడానికి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=)ను ఉపయోగిస్తున్నారని చెప్పుకొచ్చారు. బీజేపీని విమర్శించే వారిని లక్ష్యంగా చేసుకుని సంక్షేమ పథకాల ప్రయోజనాలను నిరాకరించే పరిస్థితి ఏర్పడవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. సర్ ప్రక్రియను ఆపకపోతే ఓటర్ల జాబితా నుంచి మరిన్ని పేర్లు తొలగించే అవకాశం ఉందని ఆరోపించారు. వారు బీజేపీపై ఆగ్రహంతో ఉన్న ప్రజలనే లక్ష్యంగా చేసుకుంటున్నారని రాహుల్ పేర్కొన్నారు.ఓటర్ల జాబితాలను ప్రభుత్వం తన నియంత్రణలోకి తీసుకుందన్న రాహుల్.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పాత్రనూ ప్రశ్నించారు. 'ఓటర్ల జాబితాలు నిష్పక్షపాతంగా వ్యవహరించే ఎన్నికల సంఘం చేతిలో ఉండాలి. కానీ, ఇప్పుడు అవి మోదీ ప్రభుత్వ ఉద్యోగి జ్ఞానేశ్ కుమార్ చేతిలో ఉన్నాయి. ఓట్ల చోరీలో బీజేపీతో కుమ్మక్కైన ఆయనను ఆధారాలతో సహా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాం. ఎల్లప్పుడూ బీజేపీకే మెజారిటీ వచ్చేలా జాబితాను రూపొందించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పుడు అదే జాబితా మీకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందుతాయో లేదో నిర్ణయిస్తుంది. ఇది హైజాక్ చేయబడిన ప్రజాస్వామ్యం. ఇక్కడ ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం లేదు, ప్రభుత్వమే తనకు అనుకూలమైన వ్యక్తులను ఎన్నుకుంటోంది' అని రాహుల్ విమర్శించారు.కాగా, రాహుల్ గాంధీ షేర్ చేసిన వీడియోలో కేంద్ర మంత్రి లలన్ సింగ్ మాట్లాడుతూ.. 'ఇకపై లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల చెల్లింపుల కోసం ఆధార్ కార్డు ప్రాతిపదికగా ఉండదు. ప్రతి వీధిలోని సంస్థల్లో ఇప్పుడు ఆధార్ కార్డు అందుబాటులో ఉంది. వారిని అడిగితే చాలు, ఐదు నిమిషాల్లో మీకు ఆధార్ కార్డును సిద్ధం చేసి ఇస్తారు. కాబట్టి, ఇకపై ఆధార్ కార్డు ప్రాతిపదిక కాదు. లబ్ధిదారులందరికీ చెల్లింపుల కోసం బయోమెట్రిక్, ఓటర్ ఐడీ (జ్రూ×జ) నంబర్ ప్రాతిపదికగా ఉంటాయి. వాటి ఆధారంగానే చెల్లింపులు జరుగుతాయి' అని పేర్కొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ పంచాయతీలపై ఏఐసీసీకి టీపీసీసీ చీఫ్ నివేదిక

హైదరాబాద్,

తెలంగాణ కాంగ్రెస్‌లో జరుగుతున్న పంచాయతీలపై ఏఐసీసీకి రిపోర్ట్ చేరింది. అన్ని పంచాయతీలపై ముందస్తు సమాచారంతో అధిష్ఠానానికి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ రిపోర్ట్ పంపించారు. మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావులకు మధ్య జరిగిన వివాదంపై నివేదిక పంపారు. అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా రిపోర్ట్ పంపించారు. కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ అంశాన్ని హైకమాండ్‌కు చేరవేశారు. అంతేకాకుండా పెద్దపల్లిలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ అధిష్ఠానికి పీసీసీ చీఫ్ రిపోర్ట్ పంపారు. త్వరలోనే అన్ని పంచాయతీలపై ఇరువర్గాలతో మాట్లాడి పూర్తి నివేదికను పీసీసీ చీఫ్ తయారు చేయనున్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న ఇబ్బందులన్నింటినీ పరిష్కరించే యోచనలో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఉన్నట్లు తెలుస్తోంది. దాంట్లో భాగంగా పార్టీలో ఎక్కడెక్కడ గొడవలు, ఇబ్బందులు ఉన్నాయి.. అలాగే ఆధిపత్య పోరు ఎక్కడ ఉందనే దానిపై లిస్ట్ అవుట్ చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మధ్య నెలకొన్న వివాదాన్ని సర్దుమణిగించేందుకు ప్రయత్నం చేశారు. అయితే నిన్న కేబినెట్ సమావేశం ఉండటంతో మంత్రి దామోదర రాజనర్సింహ గాంధీభవన్‌కు రాలేదు.అలాగే.. పెద్దపల్లి కాంగ్రెస్ పంచాయతీ గాంధీభవన్‌కు చేరింది. ఎంపీ వంశీ కృష్ణ, మంత్రి శ్రీధర్ బాబు మధ్య చాలా రోజులుగా కోల్డ్ వార్ నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఈరోజు గాంధీభవన్‌కు రావాల్సిందిగా మంత్రి, ఎంపీని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించారు. వంశీ వర్గం నేతల సస్పెన్షన్, మంత్రి శ్రీధర్ బాబుకు ఎంపీ రాసిన లేఖ.. ఇద్దరి మధ్య తీవ్ర విభేదాలకు కారణంగా మారిందని చర్చ జరుగుతోంది. దీంతో ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు పీసీసీ చీఫ్ ప్రయత్నిస్తున్నారు. ఈరోజు శ్రీధర్ బాబు, వంశీ గాంధీభవన్‌కు వస్తారా? లేదా అనే ఉత్కంఠ నెలకొంది.

రాహుల్ గాంధీ టీ మీటింగ్‌కు సిద్ధరామయ్య గైర్హాజరు!

హాసన్ జిల్లా పర్యటనకు వెళ్లిన రాహుల్ గాంధీ

మీటింగ్‌కు హాజరుకానున్న డీకే శివకుమార్

ఈ నెల 3న రాహుల్ గాంధీతో సమావేశమైన సిద్ధరామయ్య

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన కీలక సమావేశానికి దూరంగా ఉన్నారు. ఈరోజు రాహుల్ గాంధీ టీ మీటింగ్‌కు తాను హాజరుకాలేనని, ముందుగా నిర్ణయించుకున్న పర్యటన ఉందని ఆయన పార్టీకి తెలియజేశారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్ ఈ సమావేశానికి హాజరవుతారని తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం సిద్ధరామయ్య ఈరోజు హాసన్ జిల్లా పర్యటనకు వెళ్లారు. అక్కడ చారిత్రక హసనాంబ ఆలయంలో జరుగుతున్న వార్షిక జాతర మహోత్సవంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకోనున్నారు. హొయసల కాలం నాటి ఈ ఆలయం అక్టోబర్ 29న భక్తుల కోసం తెరుచుకోగా, నవంబర్ 11న ఉత్సవాలు ముగియనున్నాయి.ఇదిలా ఉండగా, ఇటీవల తనపై వచ్చిన నకిలీ స్టింగ్ ఆపరేషన్ వీడియో వ్యవహారంపై చర్చించేందుకు సిద్ధరామయ్య ఈనెల 3న ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాతే ఆయన రాహుల్ సమావేశానికి గైర్హాజరు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. మరోవైపు, సిద్ధరామయ్యను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన స్టింగ్ వీడియోపై బెంగళూరు పోలీసులు కీలక ప్రకటన చేశారు. ఈ వీడియోలో ఉన్న లైంగిక వేధింపుల ఆరోపణలు 'కల్పితం, ఉద్దేశపూర్వకంగా సృష్టించిన కథనం' అని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలిపారు. వీడియోలో కనిపించిన వ్యక్తులందరినీ విచారించామని, వారి వాంగ్మూలాలు, సేకరించిన ఆధారాల ప్రకారం ఆ ఆరోపణలు కట్టుకథ అని తేలినట్లు పోలీసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వీడియో సృష్టి, రికార్డింగ్, సర్క్యులేషన్‌పై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని వారు స్పష్టం చేశారు.

హైదరాబాదీలకు దీపావళి కానుక.. భారీగా తగ్గిన మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ ధరలు

నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500 నుంచి రూ.4,000కి తగ్గింపు

రోజువారీ పాస్ ధరను రూ.400 నుంచి రూ.275కి తగ్గించిన సర్కార్

దీపావళి కానుక ఈ నెల 8 నుంచి అమలులోకి రానున్న కొత్త ధరలు

హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉద్దేశించిన కామన్ పాస్ ధరలను భారీగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త ధరలు నవంబర్ 8 నుంచి అమలులోకి రానున్నాయి.తాజా నిర్ణయంతో గతంలో రూ. 8,500గా ఉన్న నెలవారీ కామన్ పాస్ ధర ఇప్పుడు రూ. 4,000కి తగ్గింది. ఇందులో రూ. 3,000 మెట్రోకు, రూ. 1,000 టీజీఎస్ఆర్టీసీకి కేటాయించారు. ఈ పాస్‌తో నెలలో 50 రౌండ్ ట్రిప్పులు చేసేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా రూ. 400గా ఉన్న రోజువారీ పాస్ ధరను రూ. 275కి తగ్గించారు. ఇందులో రూ. 200 మెట్రోకు, రూ. 75 ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుంది. ఈ పాస్‌పై రోజుకు నాలుగు సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ధరలను సవరించినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిత్య ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలు ఎక్కువగా ప్రజా రవాణాను వినియోగించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. కాగా, మెట్రో, ఆర్టీసీ ప్రయాణాల కోసం ఒకే కార్డును వినియోగించే ఈ కామన్ పాస్‌ను అక్టోబర్ ప్రారంభంలో ప్రవేశపెట్టారు. అయితే, అప్పట్లో నిర్ణయించిన ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని ప్రయాణికుల నుంచి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

హైదరాబాద్‌లో డీటీఎఫ్ దాడులు.. భారీగా డ్రగ్స్ పట్టివేత, ఒకరి అరెస్ట్

హైదరాబాద్,

భాగ్యనగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. డీటీఎఫ్ టీమ్ దాడుల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. నగరంలోని కుత్బుల్లాపూర్‌లో డ్రగ్స్ విక్రయాలపై డీటీఎఫ్ బృందం దాడులు నిర్వహించింది. కారులో డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకుంది. నిందితుడిని కుష్ లోయగా గుర్తించారు. అతడి వద్ద నుంచి భారీ మొత్తంలో వివిధ రకాల డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డీటీఎఫ్ బృందం నిర్వహించిన తనిఖీల్లో నిందితుడి వద్ద 58 గ్రాముల ఓజీ కుష్ లభ్యమైంది. అదేవిధంగా 0.95 గ్రాముల ఎండీఎంఏ, రెండు ఎల్ఎస్‌డీ బ్లాట్స్‌ను అధికారులు పట్టుకున్నారు.నిందితుడు డ్రగ్స్ విక్రయాలకు ఉపయోగిస్తున్న కారు, సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్, కారు, సెల్‌ఫోన్లతో పాటు నిందితుడిని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్‌కు డీటీఎఫ్ బృందం అప్పగించింది. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకొచ్చాడు, అతడికి ఇంకా ఎవరితో అయినా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగనుంది.



గ్రామ అభివృద్ధికి నిలువెత్తు రూపం తోట మల్లయ్య కుటుంబం: సేవా వారసత్వానికి అక్షర నివాళి





?(ఆత్మకూరు – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 05, 2026)

?కొన్ని కుటుంబాలు సంపదతో గుర్తింపు పొందితే, మరికొన్ని కుటుంబాలు సమాజానికి అందించే సేవలతో చరిత్రలో నిలిచిపోతాయి. అలాంటి ప్రత్యేక గుర్తింపు ఉన్న కుటుంబమే ఆత్మకూరు ప్రాంతానికి చెందిన తోట మల్లయ్య గారిది. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం కామారం గ్రామ సమీపంలోని వ్యవసాయ భూములు, తాటివనం ప్రాంతం ఎంతో ప్రాచుర్యం పొందింది. తెల్లని పంచె, లాల్చీ ధరించి ఎంతో హుందాగా, గంభీరంగా కనిపించే తోట మల్లయ్య అందరితో ఆప్యాయంగా మెలుగుతూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. నాటి రోజుల్లోనే గౌడ కుల బాంధవులతో మాట్లాడుతూ, కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం భూమిని అందిస్తామని వారు ముందుకు రావడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. ఆ ప్రాంతం నాటి కాలంలోనే అందమైన ప్రకృతి వాతావరణంతో ఒక విడిది ప్రాంతాన్ని తలపించేది.

?కాలం మారినా, తరాలు మారినా మంచి మనసుతో చేసే సేవలు ఎప్పటికీ నిలిచిపోతాయనడానికి తోట మల్లయ్య కుటుంబం నేడు అందిస్తున్న సేవలూ ఉదాహరణగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్నప్పటికీ, తాను పుట్టిన ఊరిని, గ్రామ ప్రజలను మరచిపోకుండా తోట మల్లయ్య కుమారుడు తోట రఘు ఆత్మకూరు అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. పురాతన శివాలయ నిర్మాణ కార్యక్రమంలో ముందుండి, అందరినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు.

?ఇటీవల గ్రామ ప్రజల అత్యవసర అవసరాన్ని గుర్తించిన తోట రఘు, వైకుంఠధామం కోసం స్వర్గరథం ఏర్పాటు నిమిత్తం రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందించారు. ఈ సహాయం కేవలం ఆర్థిక విరాళం మాత్రమే కాకుండా, కన్న ఊరిపై ఉన్న ప్రేమకు, మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచింది. తండ్రి అందించిన గౌరవాన్ని, సేవాభావాన్ని కుమారుడు అదే రీతిలో కొనసాగిస్తూ కుటుంబ కీర్తిని ఇనుమడింపజేస్తున్నారు. కన్న ఊరిని మరచిపోకుండా సేవా వారసత్వాన్ని కొనసాగిస్తున్న తోట రఘుకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆత్మకూరు గ్రామ ప్రజలు, గౌడ కుల బాంధవుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నారు.



29వ డివిజన్ బషీర్ బాగ్ కు చందిన గౌస్ భాయ్ కుమార్తె వివాహం లో పాల్గోని శుభకాంక్షలు తెలియచేసిన మాజీ కౌన్సిలర్ మహమ్మద్ ఇంతియాజ్ అలీ గారు మరియు వడ్డేపల్లి కాశీ గారు

సర్వజ్ఞే సర్వవరదే సర్వదుష్టభయంకరి

సర్వదుఃఖహరే దేవి మహాలక్ష్మి నమోస్తుతే
శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ
మీ ఇంట సిరిసంపదలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ
మీకు, మీ కుటుంబ సభ్యులందరికీ ధన త్రయోదశి శుభాకాంక్షలు
మీ
చింతల నిర్మలా రెడ్డి టీ పి సి సి ఉపాధ్యక్షురాలు



ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 06, 2026)

?పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పరకాల టౌన్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, సంగెం, గీసుగొండ మండలాలు మరియు 15, 16, 17వ డివిజన్లకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు.

?ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, 53 మంది లబ్ధిదారులకు రూ. 53,06,148 విలువగల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మరియు 221 మంది లబ్ధిదారులకు రూ. 77,35,000 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 6,841 మందికి రూ. 47,94,56,510 విలువైన చెక్కులను పంపిణీ చేశామని వెల్లడించారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా పరకాల ఇందిరా మహిళా డెయిరీ, యంగ్ ఇండియా పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు.



అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని, గత బీఆర్ఎస్ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

పలు శుభకార్యములలో పాల్గొని ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్





నాగార్జునసాగర్ నియోజకవర్గం
శ్రీ విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ కొండమల్లేపల్లి నందు
నాగార్జునసాగర్ నియోజకవర్గం.
గుర్రంపోడు మండలం, పాల్వాయి గ్రామ వాస్తవ్యులు...
గ్రామ వార్డు మెంబర్
చి"గోగు రమేష్ అక్షర గార్ల వివాహ మహోత్సవంలో పాల్గొని
శ్రీనివాస ఫంక్షన్ హాల్ ధర్వేశిపురం నందు
నాగార్జునసాగర్ నియోజకవర్గం
గుర్రంపోడు మండలం, బ్రాహ్మణగూడెం గ్రామ వాస్తవ్యులు
రావుల వెంకన్న యాదవ్ గారి కుమార్తె చి"శ్రీజ, కుమారుడు, రాకేష్ యాదవ్ ల నూతనపట్టు వస్త్రాలంకరణం మహోత్సవం శుభకార్యం పాల్గొని, ఆశీర్వదించిన
ఏ కే ఫౌండేషన్ చైర్మన్ హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్
వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ నియోజకవర్గం

ఈరోజు నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలో ఆఫీసర్ కాలనీ చెందిన ఆత్మీయ మిత్రుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతులయాదగిరిగారి దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో పోతుల రాములు రవీందర్ గుణగంటి వెంకన్న సి ఎచ్ రాజశేఖర్ నిరంజన్ దేవయ్య శ్రీను యూసుఫ్ అనేకమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు
.
దైద రవీందర్ గారు
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



అభివృద్ధి పనులకు.. నిధుల వరదమరో రూ.7. కోట్ల నిధులు మంజూరు

పరమేశన్న కృషితో పరుగులు తీస్తున్న అభివృద్ధి
ఉప్పల్ సర్కిల్‌లోని రామంతాపూర్,చిలకనగర్,ఉప్పల్ డివిజన్ లో కాలనీలలో అభివృద్ధి పనులకు మరో రూ.7. కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి గారు, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి గార్ల కృషి ఫలితంగానే నిధుల మంజూరు పరంపర కొనసాగుతూ ఉంది. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, మురికివాడల అభివృద్ధికి నిధులను మంజూరు చేయిస్తూ పనులను చేపడుతూ పోతున్నారు.
ఉప్పల్ సర్కిల్ 9 పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు
రూ.37 లక్షలతో ఉప్పల్ సర్కిల్ లోని వార్డు నం. 28 పరిధిలోని శ్రీశ్రీనగర్ ప్రధాన రహదారిపై సెంట్రల్ మీడియన్ నిర్మాణం.
రూ.18 లక్షలతో ఉప్పల్ వార్డు నం. 28 పరిధిలో రామంతాపూర్ శ్రీరామణపురంకాలనీ.చీశీ. 3-4-63/19/109 నుంచి ఎ.చీశీ. ూ2-65 వరకు, అలాగే ఎ.చీశీ. 3-4-63/19/181 నుంచి ఎ.చీశీ. 3-4-19/+ణ వరకు సీసీ రోడ్ల నిర్మాణం.
రూ.12 లక్షలతో ఉప్పల్ హిల్స్‌లో ఎ.చీశీ. 2-3-215/2/25 నుంచి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం.



రూ.28 లక్షలతో మల్లికార్జున నగర్ కాలనీ లోని 2, 5వ రోడ్లలో సీసీ రోడ్ల నిర్మాణం.
రూ.58 లక్షలతో శ్రీ సాయి కాలనీలోని 4, 5, 6వ రోడ్లలో సీసీ రోడ్ల నిర్మాణం.
రూ.48 లక్షలతో ఉప్పల్ లక్ష్మా రెడ్డి కాలనీ శ్రీ చైతన్య పాఠశాల నుంచి అభయ ఆసుపత్రి వరకు, అలాగే లక్ష్మారెడ్డి కాలనీలోని 4వ రోడ్డులో దెబ్బతిన్న సీసీ రోడ్ల పునర్నిర్మాణం.
రూ.13 లక్షలతో అమృత కాలనీలో ఎ.చీశీ. 15-91/2 నుంచి ఎ.చీశీ. 15-98/1 వరకు సీసీ రోడ్డు నిర్మాణం.
రూ.10.30 లక్షలతో గాంధీనగర్‌లోని నవోదయ యువజన సంఘం భవనంలో విద్యుత్ పనులు, ఫ్లోరింగ్, బోర్‌వెల్ తవ్వకం.
రూ.26 లక్షలతో ఉప్పల్ ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్‌లో ఫ్లోరింగ్, లిఫ్ట్ సదుపాయాల కల్పన.
రూ.45 లక్షలతో ఉప్పల్ పాత మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం.
రూ.17 లక్షలతో ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ భవనానికి అదనపు విస్తరణ, మిగిలిన నిర్మాణ పనుల పూర్తి.
రూ.70 లక్షలతో చిల్కానగర్ వార్డు నం. 23 పరిధిలోని ఆనంద్‌నగర్ 9, 11వ రోడ్లు, ప్రధాన రహదారిపై సీసీ రోడ్ల నిర్మాణం.
రూ.50 లక్షలతో లక్ష్మీనారాయణ కాలనీలో బజరంగబలి కిరాణా స్టోర్ నుంచి ఆర్.కె. పాఠశాల వరకు, అలాగే ఎ.చీశీ. 2-24-105/22/4 నుంచి బైపాస్ రోడ్డు వరకు దెబ్బతిన్న సీసీ రోడ్ల పునర్నిర్మాణం.
రూ.65 లక్షలతో రామంతాపూర్ వార్డు నం. 26 పరిధిలోని గాంధీనగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం. రూ.1.98 లక్షలతో రామంతాపూర్ వార్డు నం. 26 పరిధిలోని శాంతినగర్‌లో మనస్వి మెడికల్ హాల్ నుంచి 6వ వీధి వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం



RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

మాటలు మాని చేతల్లో చెప్పాలి



మాట పెదవి దాటితే పృథ్వీ దాటుతుంది. పూర్వకాలం నుంచీ ఇదొక నానుడి. సమాచార విప్లవం తర్వాత, ముఖ్యంగా ఇంటర్నెట్ ఆధారిత 'సోషల్ మీడియా' విస్తృతి పెరిగాక ఇదొక భౌతిక సత్యం. హోదానో, పలుకుబడో వున్న వ్యక్తి ఒక మాట చెబితే అది నిమిషాల్లో జనం అందరికీ చేరుతుంది. సమచారపరంగా పెద్ద సభలు, ర్యాలీలు, ప్రదర్శనల అవసరం నిజానికి లేదు. కాంగ్రెస్ పార్టీ దేశ రాజధాని ఢిల్లీలో, బిజెపి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో వెంట వెంటనే నిర్వహించిన ర్యాలీలు రాజకీయ సందేశం కన్నా ఇతరేతర లక్ష్యాలతో జరిపిన భావన కలిగించాయి. ఎదుటి వారు తప్పు చేస్తున్నా రని ఎత్తిచూపి, ఎండగట్టడానికో, నిందించి– నిగ్గదీయడానికో అయితే, అది ఎంతో కాలంగా చేస్తున్నదే! కొత్త విషయమో, సరికొత్త కోణమే ఏమీ లేవు. నగరాల్లో ఒక పూట జన జీవనాన్ని స్తంభింప జేసి, వారిని ఇబ్బంది పెట్టడం తప్ప జనానికి కొత్తగా చెప్పిందేమీ లేదు. 'ఓట్ చోర్ –గద్దీ చోడ్' నినాదంతో కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి పక్షాలు ఢిల్లీలో, 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి –అరాచకత్వాన్ని తరిమికొట్టండి' అంటూ బిజెపి హైదరాబాద్ లో పెద్ద ర్యాలీ, సభ నిర్వహించాయి. నవంబర్ 1, 2 తేదీల్లో జరిగిన ఈ ప్రదర్శనల్ని, నేతల మాటలను విశ్లేషిస్తే 'పాత వాదన లకు కొత్త వేదికలు కట్టడం' తప్ప అదనంగా చెప్పింది లేదు, సాధించిందీ ఏం లేదు. ఎన్నికల సంఘం, దర్యాప్తు విభాగాలు, న్యాయ స్థానాలు వంటి రాజ్యాంగ సంస్థల్ని బలహీనపర్చకుండా స్వతంత్రంగా, శక్తివంతంగా ఉంచితే ఇక్కడి దాకా రావాల్సిన అవసరమే లేదు. విషయం ఎలాగూ రాజ్యాంగ న్యాయస్థానం (సుప్రీం కోర్టు)లో ఉండనే ఉంది. 'అక్కడ తేలదు' అనుకున్నా... రేపటి 'ప్రజా కోర్టు' తేల్చడం ఖాయం. అందుకు సిద్ధం కావాల్సిందే! ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (సర్) ప్రక్రియ రేపిన దుమారం అంతా ఇంతా కాదు. పాలక, విపక్షాలు అన్ని సరిహద్దుల్ని చెరిపేసి ప్రజాస్వామ్య పద్ధతులు, సంప్రదాయాల అంచుల దాకా వెళ్లాయి. ఇంకా ఏమీ మిగలనంతగా పరస్పరం తిట్టుకుంటున్నాయి. ఈ తిట్ల పర్వంలో అసలు విషయాలన్నీ ప్రజలకు, తెలిసివస్తున్నాయి. కానీ, రాజకీయ పక్షాలకు 'తెలియటం లేదు' అనుకోవాలా? తెలిసినా అంగీకరించడానికి సిద్ధంగా లేవనుకోవాలా? సినిమాల్లో హీరో మారువేషం అతి సామాన్య ప్రేక్షకుడికి కూడా తెలుస్తుంది. కానీ, గుండెలు తీసిన గండరగండడైన విలన్‌కి మాత్రం తెలియదు. అట్టుంది పరిస్థితి! అదంటే సినిమా, కల్పనతో ప్రతీకాత్మక కథనంతో కథ నడపటం. కానీ, ఇది యథార్థం కదా! రాజకీయ పెద్దలు చెప్పే మాటలు నిజాలు కావాలి. ప్రజలు నమ్మదగ్గ వాస్తవికతకు దగ్గరంగా ఉండాలి. ఇవాల్టి ఆరోపణ రేపైనా నిజమై తేలాలి. అదే లోపిస్తుంది. రాజకీయాలుచూడండి మరిన్ని కనుగొనండి

రాజకీయాలు చూడండి ఎన్నికల సమాచారం చూడండి పథకాలు చూడండి శ్రీశ్రీశ్రీ =ఘఎ – ట్రంప్‌నకు కీలెరిగి వాత కాంగ్రెస్ కానీ, ఇతర ప్రతిపక్షాలు కానీ నిర్దిష్టంగా చేస్తున్న ఆరోపణలకు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన భారత ఎన్నికల సంఘం స్పందించాలి. నిర్దిష్టంగా సమాధానం చెప్పాలి. అంతే తప్ప, కేంద్రంలో పాలనా పగ్గాలు చేతుల్లో ఉన్న బిజెపి కాదు. దివంగత ప్రధాని వాజ్‌పేయి అన్నట్టు 'మొరగాల్సిన కాపలా కుక్క మొరగటం లేదు అంటే, దానికి దొంగ ముందే తెలుసు, పైగా దొంగతో చేతులు కలిపింది అని మనం గ్రహించాలి' అనే సందేశం జనంలోకి వెళుతోంది. 'దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారు' అనే మాట ప్రస్తావనార్హమే. కానీ అందులో చనిపోయిన వారు, దీర్ఘకాలికంగా వలసపోయిన వారు, రెండు అంతకు మించిన చోట్ల ఓట్లున్నవారూ, చొరబాటుదారుల ఓట్లు కూడా ఉండి ఉంటాయి. ఈ నిజాన్ని విపక్షాలు అంగీకరించాలి. అటువంటివి వున్నా, అంతకుమించి అర్హులైన పౌరుల ఓట్లను నిష్కారణంగానో, అర్థం లేని చిన్న, చిన్న కారణాలు చూపో, దురుద్దేశపూర్వకంగానో తొలగిస్తున్నారు అన్నది వాదన కావచ్చు. అది నిరూపించాలి. 'ఓటు కోల్పోయిన అర్హులను మా దగ్గరికి తీసుకురండి, బారులు తీర్చండి, మేం తప్పక జోక్యం చేసుకుంటాం' అని సుప్రీం కోర్టు ఇదివరకే స్పష్టం చేసింది. కాంగ్రెస్ అది చేయాలి. రాజకీయాలుచూడండి మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తలు సేవలు ఆంధ్రప్రదేశ్ వార్తలు సేవలు బ్రేకింగ్ న్యూస్ సేవలు శ్రీశ్రీశ్రీ =ఘఎ – డెమోక్రాట్ల పడగనీడలో ట్రంప్ శ్రీనజవతీఅంవఎవత్ పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో లక్షల మంది అర్హులైన ఓటర్ల హక్కును 'సర్' పేరుతో నిరాకరించారు. సుప్రీం తలుపు తట్టినా వారికి తక్షణ న్యాయం అందలేదు. 28 లక్షల మంది ట్రిబ్యునల్‌కి వెళ్లారు. ఆ కేసుల్ని ఇప్పుడు విచారిస్తున్నారు. 1.24 లక్షల్లో 1.14 లక్షల మంది అర్హులైన ఓటర్లేనని, 'సర్' ప్రక్రియ వల్ల వారి ఓటు హక్కు గల్లంతయిందని నిర్ధారణ అయింది. వారిని భౌతికంగా కోర్టు సమక్షానికి తీసుకెళ్లవచ్చు. ఇప్పుడు ప్రక్రియ ముగిసినా, జరుగుతున్న రాష్ట్రాల్లోనూ ఓటు కోల్పోయిన వారిని తీసుకెళ్లి, ప్రక్రియ లోపాలను ప్రత్యక్షంగా ఎత్తిచూపాలి. నిజం నిరూపించాలి. అది వదిలి, 'మోడీని గద్దె దింపుతాం, మోడీ– షాలు పోతామన్నా పారిపోనివ్వం' వంటి రాహుల్ గాంధీ మాటలు విశ్వసనీయత కలిగించవు. 'లక్ష్యం ఒకటైతే గురి ఇంకొకచోట'న్నట్టు వారిపైన సందేహం, అపనమ్మకం కలుగుతాయి.ఎందుకంటే, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లవుతున్నా వారు చెప్పినట్టు కాళేశ్వరం ద్రోహులు, టెలిఫోన్ ట్యాప్ ముష్కరులు, ఫార్ములా ఇ– రేస్ అవినీతిపరులు ఇంకా జైళ్లలో ఎందుకు లేరు? ఏమైంది? ఇది సగటు ఓటరు ప్రశ్న. అంటే, ఓట్ల కోసం, అధికారం కోసం ఎన్ని మాటలైనా చెబుతారు, ఓడ మల్లన్నను ఏరు దాటాక 'బోడి మల్లన్న' అంటారా? సందేహం వుస్తుంది.

భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ :

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్టీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్టీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

చర్యలు ప్రారంభించిన టిసిఎస్

న్యూఢిల్లీ :

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10–15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్ల దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

అమరావతి :

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎన్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎన్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

కృతజ్ఞతాభివందన సన్మాన కార్యక్రమం

ఈరోజు తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ మందుల సామేలు గారికి ఎక్స్ రోడ్ తండా గ్రామంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేసిన సందర్భంగా పూలమాలలతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఎక్స్ రోడ్ తండా సర్పంచ్ శ్రీమతి జ్యోతి రాము నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బానోత్ శ్రీను దీను గారు, కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు, మహిళా నాయకులు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

30 పడకల ఆసుపత్రి మన గ్రామానికి ఒక ముఖ్యమైన వైద్య సదుపాయం.

ఈ ఆసుపత్రి ద్వారా ఎక్స్ రోడ్ తండా మరియు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నాము.

ప్రజల ఆరోగ్యం మన గ్రామ అభివృద్ధి





తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో విద్యాశాఖ నిధులతో (5.30 కోట్ల) నిర్మించు నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల ,తిరుమలగిరి భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా విచ్చేసి భూమి కార్యక్రమం లో పాల్గొన్న .

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు



తుంగతుర్తి నియోజకవర్గం

సూర్యాపేట జిల్లా ఈరోజు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ,వార్డు యందు శ్రీమతి భూతం పద్మ భర్త రాంబాబు గారి మరియు 6వ ,వార్డు యందు శ్రీమతి ముసురం సోమక్క భర్త సత్తయ్య గార్ల నూతన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమనికి ముఖ్యఅతిదులగా విచ్చేసి ముగ్గు పొసే కార్యక్రమం లో పాల్గొన్న.

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు



హైదరాబాద్‌లో పికో టెక్నాలజీ కార్యాలయం ప్రారంభం

తెలంగాణ యువతకు నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు..

అంతర్జాతీయ పెట్టుబడులకు మరో కీలక కేంద్రంగా రాష్ట్రం

హైదరాబాద్, నవంబర్ 5 (అన్వేషనేత్రం న్యూస్):

హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో పికో టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. గత 17 ఏళ్లుగా సుమారు







30 దేశాల్లో ప్రముఖ సంస్థలకు సాఫ్ట్‌వేర్ సేవలు అందిస్తున్న పికో సంస్థ, తొలిసారిగా భారత్‌లో హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం ద్వారా రాష్ట్ర యువతకు నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అంతేకాకుండా ఐటీ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యత మరింత పెరగనుంది. ప్రపంచస్థాయి సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం రాష్ట్రం అంతర్జాతీయ పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఎదుగుతోందనడానికి నిదర్శనమని మంత్రులు పేర్కొన్నారు. పెట్టుబడులను ప్రోత్సహించడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

పాఠశాలలో ఆకట్టుకున్న 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్': హెచ్ఎం చక్రవర్తుల మధు



?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 06, 2026)

?దేశంలోని ?? రాష్ట్రాలు, ప్రాంతాల ప్రజల మధ్య సద్భావన మరియు సాంస్కృతిక అవగాహనను పెంపొందించడానికి 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పరకాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రవర్తుల మధు తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ మరియు హర్యానా రాష్ట్రాల మధ్య సంస్కృతి, సంప్రదాయాలు, భాషా మార్పిడి మెరుగవుతోందని పేర్కొన్నారు.

?ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు హర్యానా సాంప్రదాయ వేషధారణలతో ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు, నాట్యాలు చేసి ఆకట్టుకున్నారు. అంతేకాకుండా హర్యానా రాష్ట్ర ప్రజల ప్రత్యేక వంటకాలు, రుచులను స్వయంగా తయారీ చేసి ప్రదర్శించగా, అవి ఎంతగానో ప్రాచుర్యం పొందాయి. వివిధ సంస్కృతులను అవగాహన చేసుకునేలా సాగిన ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు తనుగుల సాంబయ్యకు ఘనంగా నివాళులు

?(ఆత్మకూరు – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 06, 2026)

?ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తనుగుల సాంబయ్య (డేవిడ్ రాజు) నెల మాసికం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. గత నెల రోజుల క్రితం తనుగుల సాంబయ్య పరమపదించిన విషయం విదితమే. శుక్రవారం ఆయన నెల మాసికాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సంతాప కార్యక్రమంలో నాయకులు పాల్గొని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శ్రద్ధాంజలి ఘటించారు.

?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తనుగుల సాంబయ్య అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జైపాల్ రెడ్డి, ఆత్మకూరు పీఏసీఎస్ డైరెక్టర్ అలువాల రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి: ఉద్యమకారుల ఐక్యవేదిక డిమాండ్



?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 06, 2026)

?తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. పరకాల పట్టణంలోని అమరధామంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు ముఖ్య సమావేశం నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కుటుంబాలను వదిలి పోరాటం చేసి జైలు శిక్షలు, పలు అవమానాలు ఎదుర్కొన్న ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకోవాలని, ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని నాయకులు కోరారు.

?ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక పరకాల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దామెర మొగిలి, ప్రధాన కార్యదర్శులుగా అంకేశ్వరపు రమేష్, బండ సాంబయ్య ఎన్నికయ్యారు. అలాగే ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులుగా చాడ రవీందర్ రెడ్డి, ఆర్య సాంబ రెడ్డి నియమితులైనట్లు దామెర మొగిలి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కంచ రమేష్, దేవుని సతీష్, పిల్ల అనిల్, బోల శ్రీను, భోగం వెంకటేశ్వర్లు, శ్రీరాముల పైడి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



?(వరంగల్ – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 06, 2026)

?వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పలు శుభకార్యాల్లో మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ శుక్రవారం పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ?గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని అరెపల్లి గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ చైర్మన్ బుద్దే శ్రీనివాస్ కుమారుని నిశ్చితార్థ వేడుకలో ఆయన పాల్గొని కాబోయే నూతన వధూవరులను పూలగుచ్ఛాలు అందజేసి ఆశీర్వదించారు. అదేవిధంగా వినాయక కన్వెన్షన్‌లో నిర్వహించిన ప్రముఖ న్యాయవాది శ్రీపతి రావు కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధువుకు, ఆమె తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ముఖ్య నేతలు పాల్గొన్నారు

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆశీస్సులతో పీఏసీఎస్ చైర్మన్ బాధ్యతలు: అబ్బిడి రాజ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



?(వర్ధన్నపేట – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 06, 2026)

?వర్ధన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా నూతనంగా నియమితులైన అబ్బిడి రాజ్ రెడ్డిని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో కట్రియాల గ్రామ వార్డు మెంబర్ ఏలికట్టే చిన్న రాజు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ తాటికాయల కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ?వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆశీస్సులతో దమ్మన్నపేట గ్రామానికి చెందిన అబ్బిడి రాజ్ రెడ్డి ఇటీవల పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన ఛాంబర్‌లో ఈ కలయిక జరిగింది. ఈ సందర్భంగా రాజ్ రెడ్డిని వారు శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల సంక్షేమానికి, సహకార సంఘ అభివృద్ధికి నూతన చైర్మన్ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు

అక్షరవేదం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలు

చిట్యాల మండలం అంటే ఎమ్మెల్యే గారికి ప్రత్యేక శ్రద్ధ. గత నెలలోనే మండలంలో వరుసగా పెద్ద కార్యక్రమాలు జరిగాయి.

చిట్యాల మండలంలో ప్రత్యేకంగా జరిగిన పనులు

ఎ విద్యుత్ వడితల గ్రామం అక్టోబర్ 30, 2026

రూ.2.2 కోట్లతో 33/11 ఖఎ సబ్ స్టేషన్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర గారు,



కలెక్టర్ రాహుల్ శర్మ కలిసి ప్రారంభించారు దీని వల్ల 5 గ్రామాలకు నిరంతర కరెంటు – వడితల, చుట్టుపక్కల గ్రామాలు నియోజకవర్గంలో ఇప్పటివరకు 12 సబ్ స్టేషన్లు 127 ట్రాన్స్ ఫార్మర్లు వేశారు

బి రోడ్లు చిట్యాల మండలంలోనే రూ.3.81 కోట్లు జడల్ పేట శివారు =ుదీ రోడ్డు నుండి లిబావుసింగ్ పల్లి వరకు బీట్ రోడ్డు రూ.1.06 కోట్లు బావుసింగ్ పల్లి నుండి ముచ్చినిపర్తి వరకు దీ రోడ్డు రూ.1.50 కోట్లు =ుదీ రోడ్డు నుండి జూకల్ గ్రామం వరకు దీ రోడ్డు రూ.1.25 కోట్లు

ఎమ్మెల్యే గారు స్వయంగా శంకుస్థాపన చేశారు. జూకల్ లో సభలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి అని చెప్పారు.

గ్రామ భవనాలు – నవంబర్ 3, 2026

చిట్యాల మండలంలో 11 గ్రామాల్లో ఒకేరోజు శంకుస్థాపన

చల్లగరిగ, ముచ్చినిపర్తి, ఏలేటి రామయ్యపల్లి, చింతకుంట రామయ్యపల్లి రామచంద్రాపురం

బావుసింగ్ పల్లి చైన్ పాక అందుకు తండా గిద్దెముత్తారం కాల్వపల్లి పాసిగడ్డ తండా

అంగన్ వాడీ భవనాలు మహిళా సమాఖ్య సంఘం భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు

డి ఇందిరమ్మ ఇళ్లు వెంచరామి అక్టోబర్ 25, 2026

వెంచరామిలో గుర్రం పద్మ, కొమురయ్య దంపతుల కొత్త ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు హాజరై ప్రారంభించారు

నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలే ప్రభుత్వం అండ" అని చెప్పారు వ్యవసాయానికి చిట్యాల కి ఏం వస్తుంది?

ణదీవీ-38 ద్వారా గోదావరి నీళ్లు 44,770 ఎకరాలకు సాగునీరు ఇచ్చే ప్లాన్ సిద్ధం

ూ=ూూ ద్వారా మరో 70,000 ఎకరాలకులి సాగునీరు

జూకల్, బూర్నపల్లి వద్ద ఇందిరాసాగర్ చెక్ డ్యామ్ లు నిధులు కేటాయింపు

గణపసముద్రం, భీమ్ ఘన్ పూర్ చెరువు అభివృద్ధి

ప్రజా సంక్షేమ పథకాలు చిట్యాల లో అమలు

ఆరు గ్యా మంత్రి శ్రీధర్ బాబు చెప్పినట్లు పూర్తి స్థాయిలో అమలుకు కట్టుబడి ఉన్నారు

200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి ఇంటికి

సన్న బియ్యం పంపిణీ రేషన్ ద్వారా

మహిళలకు ఉచిత బస్ ప్రయాణం

రైతు భరోసా రైతు బీమాలి

చిట్యాల ప్రజల స్పందన

పాజిటివ్ వడితల సబ్ స్టేషన్ తో కరెంట్ కోతలు తగ్గాయని రైతులు సంతోషం రోడ్లు వేయడంతో బావుసింగ్ పల్లి జూకల్ గ్రామాల ప్రజలు ఇన్నాళ్లకు మా ఊరికి మంచి రోడ్డు వచ్చింది అంటున్నారు. డిమాండ్ చిట్యాల లో ఇంకా కొన్ని తండాల్లో రోడ్లు, తాగునీటి సమస్య ఉందని, ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో పేర్లు రాలేదని కొందరు అడుగుతున్నారు చిట్యాల మండలం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు మండలంలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న డైనమిక్ లీడర్ అన్నా అంటే నేనున్నానంటూ భుజముతట్టి ధైర్యం చెబుతూ పిలిస్తే పలుకుతాడు ఆపదలో అడ్డుకుంటాడు 108 లాగా ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రత్యేక శ్రద్ధ చిట్యాలపై చూసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం జై భీమ్ జై స0విధాన్ జై జై కాంగ్రెస్ దళిత రత్న దబ్బేట రమేష్ టిపిసిసి కార్యదర్శి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్ ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫోరం అధ్యక్షులు భూపాల్ పల్లి నియోజకవర్గం



కమిషన్ చైర్మన్ ఎరుకల వారికి ఇవ్వాలి. ూ కమిషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు. మరియు తక్షణమే ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ఏర్పాటు చైర్మన్ ని ప్రకటించకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాము.. కండెల వెంకటేశ్వర్లు కోనేటి నరసింహ. వనం గంగయ్య డిమాండ్ హైదరాబాదు ఎల్బీనగర్ నియోజకవర్గం ముస్సరాబాదు ఏకలవ్య నగరం ఈరోజు ముఖ్య సమావేశం జరిగినది ఈ సమావేశం అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ కుల వృత్తుల దారుల జాతీయ అధ్యక్షుడు కండెల వెంకటేశ్వర్లు గారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఎస్టీ కమిషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని తీర్మానం చేసినందుకు తెలంగాణ ఆదివాసి గిరిజన ఎరుకల సంఘాలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుగుల రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అట్లాగనే చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి తక్షణమే చైర్మన్ ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని డిమాండ్ చేయడం జరిగింది . ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయకుంటే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘాలు కలిపి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఇల్లు ముట్టడిస్తామని చెప్పి హెచ్చరించడం జరిగిందిభారత ఇరుకుల కులవృత్తుల సంఘం జాతీయ అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు ఉండ్రాతి రవి సెక్రటరీ వనం గంగయ్య యూత్ అధ్యక్షులు దాసరి గంగాధర్ జగన్నాథం శ్రీను శ్రీరామ్ మారయ్య జగన్నాథం సమ్మయ్య కుంభ వారన్న మహిళా సంఘం నాయకులను పాల్గొన్నారు

కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా ఐక్య పోరు సాగించాలి

నవంబర్ 15న నల్గొండ రైతు మహాసభ బహిరంగ సభకు భారీగా తరలిరావాలి: బి. వెంకట్

నల్గొండ, నవంబర్ 6 (అన్వేషణేత్రం ప్రతినిధి): వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడుకోవాలని, దేశ ఆహార భద్రత పరిరక్షణకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలుదారులు ఐక్యంగా పోరాడాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపునిచ్చారు. నవంబర్ 15న నల్గొండలో నిర్వహించే రైతు మహాసభల బహిరంగ సభకు వ్యవసాయ కార్మికులు, గ్రామీణ కార్మికులు, కౌలుదారులు, శ్రామిక వర్గ ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండలో జరగనున్న అఖిల భారత రైతు సంఘం మహాసభల విజయవంతం కోసం శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్‌లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1936లో ఏర్పాటైన కిసాన్ సభ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిందని, అనంతరం వ్యవసాయ రంగం స్వయం సమృద్ధి సాధన కోసం ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. ప్రస్తుతం కార్పొరేట్ వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తోందన్నారు. రైతులతోపాటు వ్యవసాయ కార్మికులు, కౌలుదారులు, గ్రామీణ వృత్తిదారుల సమస్యలను మహాసభల్లో ప్రధానంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. మహాసభల ప్రచారంలో భాగంగా నవంబర్ 9 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉపాధి హామీ పనుల ప్రదేశాలు, నివాస ప్రాంతాలు, వ్యవసాయ కార్మిక కూడళ్లలో సభలు, సమావేశాలు, ప్రచార యాత్రలు చేపట్టి కార్మికులను భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవసాయంతో ఆహార భద్రతకు ముప్పు ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని బలహీనపరిచే విధానాలను అనుసరిస్తున్నారని వెంకట్ విమర్శించారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 16 నుంచి 18 శాతమే ఉన్నప్పటికీ, రూ.70 లక్షల కోట్ల నుంచి రూ.80 లక్షల కోట్ల వరకు ఆర్థిక విలువను సమకూరుస్తోందని తెలిపారు. ఇంతటి కీలకమైన రంగాన్ని దేశీయ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్పొరేట్ వ్యవసాయం అమలైతే రైతులతోపాటు వ్యవసాయ కార్మికుల జీవనోపాధి దెబ్బతింటుందని, దేశ ఆహార భద్రత ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. దేశంలో ఏటా 36 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయని, సుమారు 40 కోట్ల ఎకరాల సాగుభూమి ఉందని వివరించారు. ఇంతటి వ్యవసాయ సామర్థ్యం ఉన్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. బియ్యం ధర కిలో రూ.90 వరకు చేరడానికి కారణాలేమిటని ప్రశ్నించారు. రైతులు పండించిన పంటను కంపెనీలు, మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని, కార్పొరేట్ సంస్థలు ధాన్యాన్ని గోదాముల్లో నిల్వచేసి మార్కెట్‌ను నియంత్రిస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం



అనుసరిస్తోందని విమర్శించారు. గోదాముల్లో నిల్వ ఉన్న మిగులు బియ్యాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరలకు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు పట్టణాలు, మండల కేంద్రాల్లో తక్కువ ధరల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరతో పంటలను కొనుగోలు చేసినప్పుడే ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతమవుతుందని స్పష్టం చేశారు. కౌలుదారులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి దేశంలో భూ కేంద్రీకరణ పెరుగుతోందని వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు. సాగు చేసే రైతులకు అందాల్సిన రైతుబంధు ప్రయోజనాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కంపెనీలకు కూడా అందుతున్నాయని విమర్శించారు. భూమిని సాగుచేసే వారికే హక్కులు కల్పించాలని, భూ పంపిణీ చేపట్టాలని, కౌలుదారులకు చట్టబద్ధమైన గుర్తింపు, హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిస్తే ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గించడంతోపాటు పేదల కొనుగోలు శక్తి పెరగడానికి, ఆకలి చావులు తగ్గడానికి ఉపాధి హామీ పథకం దోహదపడిందని వెంకట్ తెలిపారు. ఈ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. ఉపాధి హామీకి అదనంగా రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని, రోజువారీ కూలీని రూ.600కు పెంచాలని, పట్టణ ప్రాంతాలకూ ఈ పథకాన్ని విస్తరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. పింఛన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని చెప్పి అమలు చేయలేదని, కూలీ బంధు కింద రూ.12 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చలేదని అన్నారు. పేద కుటుంబాలకు రెండెకరాల భూమి ఇస్తామన్న హామీని కూడా విస్మరించారని విమర్శించారు. ఓట్ల తొలగింపుపై ప్రజా ఉద్యమం బీజేపీ అధికారంలో కొనసాగేందుకు ఓట్ల తొలగింపు, అక్రమంగా ఓట్ల నమోదు వంటి చర్యలకు పాల్పడుతోందని వెంకట్ ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసే వ్యవసాయ కార్మికులు, దళితులు, గిరిజనులు, మైనార్టీల ఓట్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా 'ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు వ్యతిరేకంగా ప్రజలు' అనే వేదిక ద్వారా ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. రైతు మహాసభల విజయవంతం దేశ ఆహార భద్రత పరిరక్షణకు దోహదపడుతుందని వెంకట్ పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలుదారులు, గ్రామీణ వృత్తిదారుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15న నల్గొండలో జరిగే బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య, అధ్యక్షుడు కప్పుల లింగస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, గంధం మల్ల రాములు పాల్గొన్నారు.

మిస్టర్ అమిత్ షా తెలంగాణకు బీజేపీకి సంబంధం ఏమిటి?



తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న భారతీయ జనతా పార్టీ నాయకులు తెలంగాణ ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారు.

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది

హెచ్.ఆర్. మోహన్

అధికార ప్రతినిధి

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ



మల్కాజిగిరి కమిషనరేట్ డీసీపీ గా విధులు నిర్వహింస్తున్న శ్రీ. బి. రాములు నాయక్ గారికి ూూ హోదా కల్పిస్తూ భారత ప్రభుత్వం పదోన్నతి కల్పించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ తరపున మల్కాజిగిరి కమిషనరేట్ తన కార్యాలయంలో గౌరవ పెద్దలు శ్రీ.బి.రాములు నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

వృత్తి పట్ల నిబద్ధత కలిగిన అధికారిగా, అంబేద్కర్ దృక్పథాన్ని, అణగారిన అట్టడుగు వర్గాల మూలాలను మరువని వ్యక్తిగా, విద్యార్థి తరం మారాలి చరిత్రను తెలుసుకుని ఉన్నతంగా ఎదగాలనే ఆకాంక్ష కలిగిన అధికారి, పోలీసింగ్ పరంగానే కాదు ప్రజల సమస్యల పరిష్కారంలో కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు తనదైన శైలిలో సేవలందించారు.

ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మానవతా దృక్పథంతో తన బాధ్యతలను గొప్పగా నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారు. గతంలో వర్షాల కారణంగా రహదారి మొత్తం వరదతో నిండిపోతే ప్రత్యక్షంగా అక్కడికి వెళ్లి వర్షం పడుతున్న సందర్భమప్పుడు, రైతులకు ఇబ్బంది ఉన్నప్పుడు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి ప్రజల కోసం ఫీల్డ్ మీద ప్రత్యక్షంగా పనిచేశాడు అలాంటి వ్యక్తికి తన సేవలను గుర్తించి ఐపీఎస్ హోదా ప్రకటించడాన్ని సంతోషిస్తూ ఎమ్మార్పీఎస్ తరపున గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పక్షాన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం

బోడ సునీల్ మాదిగ

ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జీ

హైదరాబాద్‌లో మంత్రి డా. వాకిటి శ్రీహరి గారితో మర్యాదపూర్వక భేటీ

ఈరోజు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర పశుసంపర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి గౌరవనీయులు డా. వాకిటి శ్రీహరి గారిని జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్, మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు సౌదగర్ అరవింద్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా గతంలో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇద్దరూ కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారాన్ని, అప్పటి అనుభవాలను, మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు.





ఈరోజు జూబ్లీహిల్స్ కన్వెన్షన్ లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గారి ఆహ్వానం మేరకు, వారి కుమార్తె డాక్టర్ గాయత్రి గారు మరియు రాంనాయక్ గారి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ూజ విభాగం చైర్మన్ ణతీ. కవ్వంపల్లి సత్యనారాయణ అన్న గారితో మరియు తెలంగాణ రాష్ట్ర ూజ విభాగం వైస్ చైర్మన్ మందుల సూర్యకిరణ్ అన్న గారు, టీపీసీసీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి పొనంపేట నర్సింహారావు నేత గారు, ఖైరతాబాద్ జిల్లా ూజ విభాగం వైస్ చైర్మన్ కొక్కు అనిల్ కుమార్ గారు, ఖైరతాబాద్ నియోజకవర్గం చైర్మన్ ఇర్రిపోతుల ఓబులేశ్వర్ గారు, బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షులు జెట్టి గిరి గారితో పాటు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

భైండ్ల శ్రీనివాస్

చైర్మన్

షెడ్యూల్డ్ క్యాస్ట్ డిపార్ట్మెంట్

ఖైరతాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ

హైదరాబాద్ సెంట్రల్



జాయింట్ స్టాప్ కౌన్సిల్లో డిటిఎఫ్ కు సభ్యత్వం .



అన్వేషనేత్రం నవంబర్ 6 నల్గొండ జిల్లా :-

వృత్తినిబద్ధత సామాజిక బాధ్యత అనే అంశాలను ప్రధానంగా చేసుకొని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తు సమాజంలో వస్తున్న మార్పులను నిరంతరం గమనిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాప్ కౌన్సిల్లో సభ్యత్వం పొందడం జరిగింది .ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా శాఖ బాధ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి సుశేంధర్ రావు గారికి అట్టి జీవో ప్రతిని అందించి జిల్లా స్థాయిలో నిర్వహించే జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశాలకు తమ ప్రతినిధులను ఆహ్వానించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి .వెంకటేశం ప్రధాన కార్యదర్శి పి. ఏడుకొండలు జిల్లా ఉపాధ్యక్షుడు టి .వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శులు ఈ .జగతి విజయ్ కుమార్ రాష్ట్ర కౌన్సిలర్ పి వెంకులు సీనియర్ బాధ్యులు లక్ష్మయ్య టి .వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధి పనులలో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్





అన్వేషనేత్రం నవంబర్ 6 నల్గొండ జిల్లా:-

వి బి జి రాంజీ పథకం కింద జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనులు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి లో భాగంగా వివిజి రాంజీ కింద చేపట్టిన పనులపై జిల్లా కలెక్టర్ వివరాలను సి ఎస్ కు తెలియజేశారు. ఈ నెలలో వివిజి రాంజీ కింద ప్రతిరోజు 62,637 మంది కూలీలు పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పథకం కింద గుర్తించిన పనులన్నింటిని చేపట్టడం జరిగిందని , ఈ సంవత్సరం 7200 కొత్త జాబ్ కార్డులు ఇచ్చామని, గతంలో తొలగించిన 4300 జాబ్ కార్డులను కూడా తిరిగి ఆక్టివేట్ చేయడం జరిగిందని ,ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ ను, అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా నియమించామని చెప్పారు.



నకిరేకల్:

నకిరేకల్ పట్టణం, 13వ వార్డుకు చెందిన పోతుల యాదగిరి గారు ఇటీవల మృతి చెందగా, వారి దశదిన కర్మ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు హాజరై యాదగిరి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన నక్కలపల్లి గ్రామానికి చెందిన పల్లగోర్ల మల్లేష్ గారి కుమార్తె వివాహ వేడుకలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధురాలి హత్య కేసులో నిందితురాలికి ద్వంద్వ జీవిత ఖైదు

రూ.20 వేల జరిమానా...మరో ఇద్దరు నిందితుల్లో ఒకరు మృతి, మరొకరికి విముక్తి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడి



నల్లగొండ, నవంబరు 6 (అన్వేషనేత్రం ప్రతినిధి):

వృద్ధురాలి హత్య కేసులో ప్రధాన నిందితురాలికి నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక సెషన్స్ న్యాయస్థానం ద్వంద్వ జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. దీంతోపాటు వివిధ నేరాల కింద ఏడేళ్ల కఠిన కారాగార శిక్షలు, మొత్తం రూ.20 వేల జరిమానా విధించింది. ఈ వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. కేతేపల్లి మండలం కోర్లపహాడ్ గ్రామంలోని రెగులగడ్డలో 2019 జులై 1న తెల్లవారుజామున 2 గంటల సమయంలో సయ్యద్ ఆశాబీ (74) అనే వృద్ధురాలు దారుణ హత్యకు గురయ్యారు. బెల్టు దుకాణం నిర్వహణకు సంబంధించిన పాత కక్షలు, మనస్పర్థల నేపథ్యంలో నిందితులు పథకం ప్రకారం ఆమె ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి గొడ్డలితో దాడి చేసి, కత్తితో గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆశాబీ గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగించేవారు. ఈ ఘటనపై అదే రోజు ఉదయం 8 గంటలకు గ్రామానికి చెందిన సయ్యద్ జాకీర్ (35) కేతేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నేర సంఖ్య 79/2019గా హత్య, నేరపూరిత కుట్ర, అక్రమ ప్రవేశం, ఆధారాల ధ్వంసం తదితర అభియోగాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో రెగులగడ్డకు చెందిన ముషం అంతమ్మ (54), బండపాలెంకు చెందిన చింతల శ్రీను (34), నేరేడుచెర్లకు చెందిన విప్పు ధనలక్ష్మి అలియాస్ ధనమ్మ (34)లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. దర్యాప్తు అనంతరం న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. ప్రధాన నిందితురాలు ఏ-1 ముషం అంతమ్మకు భారతీయ శిక్షాస్మృతి 302వ సెక్షన్ కింద హత్య నేరానికి ఒక జీవిత ఖైదు, 120(బి) సెక్షన్ కింద నేరపూరిత కుట్రకు మరో జీవిత ఖైదు విధించింది. ఒక్కో సెక్షన్‌కు రూ.5 వేల చొప్పున జరిమానా విధించింది. అలాగే 452వ సెక్షన్ కింద ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా, 201వ సెక్షన్ కింద మరో ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. మొత్తం రూ.20 వేల జరిమానా చెల్లించకపోతే ప్రతి సెక్షన్‌కు నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొంది. ఏ-2 చింతల శ్రీను విచారణ సమయంలో మరణించగా, ఏ-3 విప్పు ధనలక్ష్మిని అన్ని అభియోగాల నుంచి న్యాయస్థానం నిర్దోషిగా విడుదల చేసింది. ఈ కేసు దర్యాప్తులో అప్పటి కేతేపల్లి ఎస్సై బి. రామకృష్ణ, అనంతరం శాలిగౌరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేసిన కె. కాస్ట్రో, పి.ఎన్.డి. ప్రసాద్ కీలకంగా వ్యవహరించారు. ఆధారాలు సేకరించి న్యాయస్థానంలో సమర్పించారు. ప్రభుత్వం తరఫున ప్రత్యేక న్యాయస్థానం అదనపు ప్రభుత్వ న్యాయవాది ఎస్. శోభారాణి, ప్రభుత్వ న్యాయవాది ఆర్. అఖిల వాదనలు వినిపించారు. ప్రస్తుతం కేతేపల్లి పోలీస్ స్టేషన్ అధికారి ఎస్. సతీష్, శాలిగౌరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రాజశేఖర్, నల్లగొండ ఉప పోలీసు అధికారి కె. శివరాం రెడ్డి, జిల్లా నేర రికార్డుల విభాగం సీఐ శ్రీను నాయక్ పర్యవేక్షణలో న్యాయస్థాన ప్రక్రియలు కొనసాగాయి. కోర్టు విధుల అధికారులు ఎం.డి. వసీం, జి. సురేష్, సమన్వయ అధికారులు పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్ సాక్షుల హాజరు, న్యాయస్థాన సమన్వయంలో కీలక పాత్ర పోషించారు. కేసులో నిందితురాలికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారులు, ప్రస్తుత పోలీసు అధికారులు, ప్రభుత్వ న్యాయవాదులు, కోర్టు విధుల సిబ్బంది, సమన్వయ అధికారులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట.. అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

సూపర్ ఎల్‌నినో నేపథ్యంలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు బాలు నాయక్ సూచన

మర్రిచెట్టుతండాలో 1,000 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాల పంపిణీ.. రూ.4.07 కోట్ల చెక్‌డ్యామ్ పరిశీలన

దేవరకొండ, నవంబరు 6 (అన్వేషనేత్రం ప్రతినిధి): రైతు సంక్షేమం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన రైతులకు పంటల సాగుపై కీలక సూచనలు చేశారు. దేవరకొండ మండలం మర్రిచెట్టుతండాలో మైత్రి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పంటనూనెల మిషన్ పథకం కింద నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు 1,000 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలు సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాలు, సాగునీటి లభ్యతను అంచనా వేసుకొని తక్కువ నీటితో పండే వేరుశనగ వంటి ఆరుతడి పంటలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. నీటి లభ్యతపై స్పష్టత లేకుండా వరి సాగు చేపట్టి నష్టపోవద్దని సూచించారు. నాణ్యమైన విత్తనాల పంపిణీతో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం మర్రిచెట్టుతండా పరిధిలో రూ.4.07 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను పరిశీలించారు. దాని నీటి నిల్వ సామర్థ్యం, రైతులకు కలిగే ప్రయోజనాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుతుందని, బావులు, బోర్లలో నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. పశువుల దాహార్తి తీర్చడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని జీవజాలానికి ఈ నీరు ఉపయోగపడుతుందన్నారు. కరువు పరిస్థితుల్లో చెక్‌డ్యామ్‌లు రైతులకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని చెప్పారు. నియోజకవర్గంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయిస్తానన్నారు. దేవరకొండ పట్టణంలోని పదో వార్డులో ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, రహదారి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దేవరకొండ ఫొటో, వీడియో చిత్రీకరణ నిపుణుల సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫొటోగ్రాఫర్లు, వీడియో చిత్రీకరణ నిపుణులు కుటుంబ వేడుకల నుంచి సామాజిక, ప్రభుత్వ కార్యక్రమాల వరకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. వారి సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని, సంఘంలో పేదరికంలో ఉన్నవారు, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారికి ప్రభుత్వ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పున్న శైలజ, వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, మారుపాకుల సురేష్‌గౌడ్, హనుమంతు వెంకటేష్‌గౌడ్, దొంతినేని వెంకటేశ్వరరావు, దొండేటి మల్లారెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, నేనావత్ గీత జైలాల్, కౌన్సిలర్లు, మండల సర్పంచులు, సంబంధిత అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఫొటో, వీడియో చిత్రీకరణ నిపుణుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.









నకిరేకల్ నియోజకవర్గం

చిట్యాల మండలం వట్టిమర్తి స్టేజి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అశోక్ లేలాండ్ సర్వీసింగ్ & స్పేర్ పార్ట్స్ అథరైజ్డ్ సర్వీసింగ్ పాయింట్ ను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సర్వీసింగ్ పాయింట్ ద్వారా ఈ ప్రాంత లారీ యజమానులకు, డ్రైవర్లకు మెరుగైన సేవలు అందుతాయని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాహనదారులు పాల్గొన్నారు.






ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ కొమ్ము పద్మ కీ//శే//వీరన్న దంపతుల కనిష్ట పుత్రిక వర్షిత శ్రావణ్ కుమార్ వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట మండల శ్రీనివాస్, డాక్టర్ యాకయ్య మరియు రెడ్డబోయిన మహేష్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది



ఈరోజు తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్ వాస్తవ్యులు మంగళపల్లి (రాయిశెట్టి) ఉపేందర్ గారు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ వారి స్వగృహానికి రాగా వారి స్వగృహంలో వారిని పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట నాయకులు మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి, రమేష్, సోమయ్య, స్వామి, కుంట కొమ్ము యాకయ్య, అర్పపల్లి, ఎల్లయ్య, డాక్టర్ యాకయ్య, దర్గయ్య మరియు యాదయ్య తదితరులు ఉపేందర్ గారిని పరామర్శించడం జరిగింది

RNI.No. TELTEL/2010/32434
అక్షయపత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట





ఐపీఎల్‌లో ట్రెండింగ్‌లో నోట్ సంబరాలు

మొన్న రఘు శర్మ, నిన్న ఉర్విల్ పటేల్. ఈ ఐపీఎల్?లో నోట్ సంబరాలు చేసుకొని ట్రెండింగ్?లో నిలిచిన క్రికెటర్లు వీళ్లు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ ఆకాశ్ మహారాజ్ సింగ్ కూడా అదే ట్రెండ్ ఫాలో అవుతూ మైదానంలో అలాంటి సెలబ్రేషన్సే చేసుకొని వైరల్? అయ్యాడు. అయితే ఐపీఎల్?లో ఇలా చిటీ రాసుకొచ్చి కెమెరాకు చూపిస్తూ సెలబ్రేషన్స్ చేసుకోవడంపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డెల్ స్టెయిన్ స్పందించాడు. ఐపీఎల్?లో ఈ రకమైన సెలబ్రేషన్స్?కు కాలం చెల్లిందని అభిప్రాయపడ్డాడు.తాజాగా ఎకానా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ యువ ఆటగాడు ఆకాశ్ మహారాజ్ సింగ్ అదరగొట్టాడు. మూడు వికెట్లు తీసి చెన్నై టాపార్డర్?ను కుప్పకూల్చాడు. అతడు వరుసగా గైక్వాడ్, శాంసన్, ఉర్విల్ పటేల్?ను పెవిలియన్?కు చేర్చాడు.





కోహ్లీ, ధోనీ సరసన సునీల్ నరైన్..

ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరపున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి. అంతటితో ఆగకుండా, మిగిలిన జట్ల గెలుపోటములు, నెట్ రన్ రేట్ వంటి ఎన్నో లెక్కలు కోల్‌కతాకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. మిగతా జట్లు మెరుగైన ఫామ్, రన్ రేట్‌తో దూసుకుపోతుండటంతో, ఈ సీజన్‌లో కోల్‌కతా ప్లేఆఫ్స్‌కు చేరడం దాదాపు అసాధ్యమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

RNI.No. TELTEL/2010/32434
అక్షయపత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా CINEMA





విడాకులు వచ్చే వరకు నటించను

తనపై ట్రోల్స్ రావడంపై కన్నీటి పర్యంత అయిన జయం రవి

తాను ఎన్నో రోజులుగా సహనంతో ఉంటున్నానని.. వ్యక్తిగత విషయాల ఎక్కడా మాట్లాడలేదని నటుడు జయం రవి అన్నారు. ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై ఆయన మీడియా ముందు మాట్లాడుతూ...తన పిల్లలకు కూడా తనని దూరం చేశారని కన్నీరు పెట్టుకున్నారు. ఇంతకాలం నా వ్యక్తిగత జీవితాన్ని మీతో పంచుకోనందుకు క్షమించండి. విడాకులు వచ్చే వరకూ నా సినిమాలు ఏవీ విడుదల కావు. అప్పటి వరకూ నేను కూడా నటించలేను. నాకు జరిగిన అవమానాలు ఇక భరించడం నా వల్ల కాదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూసేవారు ఆపేవరకూ నేను నటించలేను. ఆఫీసులోనే ఉంటాను. రండి.. ఎంతగా ఇబ్బందిపెడతారో పెట్టండి. ఇకపై నేను మౌనంగా ఉండాలని అనుకోవడం లేదు అంటూ ఎమోషన్ అయ్యారు. నాకు విడాకులు వస్తాయా.. రావా అనేది పక్కన పెడితే నాపై జరుగుతోన్న ట్రోలింగ్ నన్ను బాధిస్తోంది. నా కెరీర్‌లో 95 శాతం చిత్రాలు హిట్. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశా. అలాంటి నాపై ఎన్ని నిందలు వేస్తున్నారు. నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని నేను లక్షలు పెట్టివాళ్లను చదివించాను. వాళ్లపై నాకున్న ప్రేమ గురించి ఎవరికీ ఏమీ తెలియదు. నాకు ప్రేమలేదని రాసేస్తున్నారు. అవి ఎంత బాధిస్తోయో మీకేం తెలుసు అని బాధపడ్డారు. కేవలం ట్రోలింగ్ కారణంగానే తన స్నేహితురాలు కెనీషాను కోల్పోయానని అన్నారు. ఆమె ఎన్నో వేధింపులు ఎదుర్కొందన్నారు. ఇక తన వ్యక్తిగత జీవితంలో అడ్డంకులు అన్నీ తొలగిపోయిన తర్వాత కచ్చితంగా నటిస్తానని రవిమోహన్ చెప్పారు.

క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

రవితో రిలేషన్స్ వదులుకుంటున్నా

ట్రోల్స్ భరించలేక..చెన్నై వదిలి వెళుతున్నా

గాయని కెనీషా సుదీర్ఘ పోస్ట్

తమిళ నటుడు జయం రవి (రవి మోహన్)తో రిలేషన్‌లో ఉన్నట్లు వస్తోన్న వార్తలపై కెనీషా స్పందించారు. రవితో తన రిలేషన్‌కు ముగింపు పలికినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ వార్తలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని చెప్పిన ఆమె.. చెన్నై వదిలి వెళ్లిపోతున్నట్లు తెలిపారు. తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌స్టా ఖాతాను డిలీట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నేను ఎన్నోసార్లు చెప్పాల్సిన దానికంటే ఎక్కువే చెప్పాను. ఈ కథలోకి నేను ఎంతో ప్రేమతో అడుగుపెట్టాను. కానీ ఇప్పుడు నిశ్శబ్దంతో వెనుదిరుగుతున్నాను. కొన్నిసార్లు ప్రపంచం మొత్తం అహంకారాలు, అవాస్తవ కథనాలతో నిండిపోతుంది. అక్కడ మంచితనానికి చోటు కూడా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో ప్రేమ కూడా భారంగా మారుతుంది. ఒక మనిషిని రక్షించే ప్రయత్నంలో నేను చాలా కోల్పోయాను. కానీ నాకు ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ప్రదర్శనలకే ప్రాధాన్యమిచ్చే ఈ లోకంలో మంచితనానికి విలువ లేదని అన్నారు. అతడు ఇక పూర్తిగా మీవాడే'. దీనిపై ఇక ఎలాంటి వివరణలు ఇవ్వను. ఇకపై నేను యుద్ధాలు చేయలేను. పోరాడనూ లేను. మంచి వ్యక్తులకు జీవించడానికి ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం, వారికి అండగా నిలబడాలని ముందుకురావడం నా అమాయకత్వం. కానీ ఈ ప్రపంచం కేవలం అబద్దాల కోరులు, మాయగాళ్లతో నిండిపోయింది. నేను అతడిని పూర్తిగా వదులుకుంటున్నాను. అలాగే, ఇప్పటివరకూ తీసుకున్న బాధ్యతలన్నింటి నుంచి వైదొలుగుతున్నా. ఈలోకంలో త్యాగాలు చేసిన జీవితంలోని నిజాల కంటే.. భావోద్వేగాలతో అల్లిన కథలనే జనం నమ్ముతారు. మొత్తానికి మీరు కోరుకున్నదే జరిగిందని అంటూ నేను ఓడిపోయాను. చెన్నై వదిలి వెళ్లిపోతున్నాను. నా సంగీతాన్ని, నా థెరపీని, నా జీవితానికి సంబంధించిన ప్రతిదాన్ని వదిలేస్తున్నాను. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవిమోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434